# మొదటి రాత్రి

రచన:
శ్రీ ఎస్. లక్ష్మీపతి,

'లక్ష్మీ సిగ్గుపడుతున్నావా? ఏమిటి ముఖాన్ని నీచేతుల్లో దాచుకుంటున్నావ్! నేను చూడకూడదా?' శ్రీధర్ ఆమెను సమీపించాడు.

ఆమె పలుకలేదు. ఆమె ముఖం ఆమె రెండుచేతుల్లోనూ బందీయై పోయింది. ఆమె తల కిందకు వంచేసింది. శ్రీధర్ నవ్వుకున్నాడు. లక్ష్మీ! కొత్త పెళ్ళికూతురుకు కావలసినంత సిగ్గూ నీలోవుంది. యీ క్షణం నుంచీ నీవు నాయెదుట సిగ్గుతెరలను తొలగించుకోవాలి. ఆ సిగ్గుల దేవికి వుద్వాసన చెప్పాలి. ఊఁ! చెప్పినట్లేనా?... అయితే తల పైకెత్తు.' పక్క పళ్ళెంలోని లడ్డూ తీసుకొని తలపైకెత్తి నోట్లోకి తోయబోయాడు. లడ్డూ క్రింద పడిపోయింది. అంతే. శ్రీధర్ ఆమెను క్షణమాత్రం పరీక్షగా చూసాడు. జల జలా కన్నీరు కారుస్తూ ఎరుపెక్కిన కళ్ళతో ఆమె మూర్తీభవించిన శోకదేవతలా వుంది. శ్రీధర్ కొద్దిగా చలించాడు. అతని హృదయంలో ఏదో ఒక పోటు. అతని మదిలో ఏవేవో భావాలు మెదిలి మటుమాయమై పోతున్నాయ్! అతని కామె వాలకం అర్థం కాలేదు, ఆమె రూపం చూస్తే భయంకరంగా వుంది.

'లక్ష్మీ! నూరేళ్ళ జీవితంలో స్వర్గారోహణకు పెద్దలు దేనిని మొదటి సోపానంగా ఎంచారో అటువంటి శోభనం రోజున-మన మొదటిరాత్రి నీ కళ్లనుండి అశ్రుబిందువులు చూడాల్సి వచ్చినందుకు చాలా విచారిస్తున్నాను. నీకళ్ళనుండి ఆ అశ్రువులరాకకు కారణమేమిటో నీద్వారా తెలిసికోవటానికి-నిన్ను బాధపెట్టి నేను బాధపడి మన యీ మొదటిరాత్రిని విస్సారంగా చేసుకునేంతటి అల్పుణ్ణి కాను నేను లక్ష్మీ!...నీకే చెప్తున్నాను. ఆ దుఃఖాన్ని ఆపుచెయ్! నాకు ఏడుపంటే మహాభయం. నిముష నిముషానికీ నీరసించే వాళ్ళను చూస్తే నా హృదయం దహించుకు పోతుంది. అందరి జీవితాల్లోనూ ఏవో మచ్చలు వుండవచ్చు. అలాగే నీకూ ఒక మచ్చ వుండి వుంటుంది. దానిని చూచి నీవు క్రుంగిపోనవసరంలేదు. నావద్ద నీకు నీడవుంది. దినకరుని వేడిమికి తాళలేని నీవు స్వేదబిందువుల్ని రాల్చవద్దు. రా...నా నీడలో నిలు.' శ్రీధర్ ఆమెను ఆప్యాయంగా దగ్గరకు తీసుకోపోయాడు.

ఆమె దూరంగా జరిగింది, 'నన్ను క్షమించండి. నాలో ఏమీ మచ్చలు లేవు. నాలో వున్న మచ్చల్లా ఒక్కటే' నేను ఒంటరిగా బ్రతకాలనే కోర్కె. 'నాలో కామం లేదు నాదగ్గరకు రాకండి. నే వద్దంటున్న కొద్దీ నాన్న నాకు పెళ్ళి చేసారు. నా కన్నివిధాలా అన్యాయం చేసారు. మీ పాదాలకు మొక్కుతాను దయచేసి నన్ను నన్నుగా వుండనివ్వండి.'

'లక్ష్మీ నీవనే మాటలు నాకర్థం కావటం లేదు. పిచ్చెక్కిస్తున్నాయ్! యీ మాటలు నీ హృదయంలో నుంచే వస్తున్నాయా' అతడు గుడ్ల నీరు కక్కుతున్నాడు.

'నాకు పురుష సాంగత్యం అవసరంలేదు.' ఆమె ఖండితంగా చెప్పేసింది.

అవును, నీకు పురుష సాంగత్యం అవసరంలేదు. 'నిన్ను నిన్నుగానే వుండనివ్వాలి. అయితే నేను-నేనుగానే లోకంచేత గుర్తింపబడతా నన్న మాట. ఎంత అదృష్టం. అతను గట్టిగా నవ్వాడు. కళ్ళనుండి నీటి చుక్కలు రాలాయ్' ఆ నవ్వులో ఏదో బాధ...నీకు కాదు అన్యాయం జరిగింది. నాకు - నాకు 'అడుగులు తడబడుతున్నాయ్! ఆమెకు దగ్గరగా వచ్చాడు.' లక్ష్మీ! యిటు చూడు. నా ముఖంలోకి ఒక్కసారి చూడు. నీ వెంతో గుణవంతురాలవని చెప్పారు నీ వాళ్లు. నీవు గుణవంతురాలవే నేను ఒప్పుకుంటాను. కానీ యీ పెళ్ళి జరిగేప్పుడు నీ గుణగణాలన్నీ ఏమై పోయాయ్! ఒక వ్యక్తి జీవితాన్ని నాశనం చేయటం నీకు తేలికైనపని, నీ గుణాలకు అర్థం ఒక వ్యక్తి జీవితాన్ని నాశనం చేయుటం ద్వారా చెప్పగలుగుతున్నావ్! నీవిక ఆనందించు. ఎందుకో తెలుసా? పెళ్ళయిన రెండవరోజునే నీచేత విసర్జింపబడ్డ నన్ను చూసి లోకం పరిహసిస్తుంటే, ఆనందించు తృప్తిగా గేళిగా, హాయిగా నా హృదయాన్ని రంపాలతో కోసేట్టుగా నవ్వు-అరే-! అదేమిటి ఏడుస్తున్నావా? లేదు. నీ నవ్వు కోటిపువ్వులై నా ప్రేతాత్మని అభిషేకిస్తుంది. నిన్ను నేను... నేను ఏమీ అనను-అనలేను. కానీ-నా యీ మొదటి రాత్రి ఒక పీడకలగా వుంటుందనీ, నాకు తెలియకుండానే ఏవో పిశాచాలతో మాట్లాడటం తోనే తెల్లవారి పోతుందని నేను కలలో కూడా వూహించలేదు లక్ష్మీ, కలలో కూడా వూహించలేదు' అతని కనుకొలకుల్లో నీళ్లు నిలిచాయ్! ఆమె తెప్పరిల్లింది. కళ్ళ నీళ్ళు తుడుచుకొని ఒదిగి పక్కగా నిలబడింది.

'నన్ను క్షమించండి. నేను చెప్పేది మీకు కర్కశంగా వినిపించవచ్చు. అయినా యేం చేయలేను. నా మనసు

మారదు.' ఆమె పెదిమలు వణుకుతున్నాయ్! ఎందుకనో ఆమె నిలువునా కంపించుకు పోతుంది.

'లక్ష్మీ!' అతను అందినంత గట్టిగా అన్నాడు. వెంటనే తగ్గిపోయాడు. 'లక్ష్మీ! నీవు నన్ను క్షోభపెట్టడానికే చేసుకున్నావా? నీకు పెళ్ళంటేనే యిష్టం లేని దానవు నీ మెడలో ఎందుకు తాళికట్టించుకున్నావ్? ఎందుకు నన్ను పెళ్లి చేసుకున్నావ్? నన్ను అల్లరి పెట్టడానికా? ఎందుకు-చెప్పు' అతను రౌద్ర రూపం దాల్చాడు.

'పరిస్థితుల ప్రాబల్యంవల్లా పెద్దల వత్తిడివల్లా యీ పెళ్ళి చేసుకోవటం తప్పని సరైంది.' ఆమె లేని ధైర్యం తెచ్చి పెట్టుకుంది.

'అవును పెద్దల వత్తిడివల్ల చేసుకున్నావ్. బాగానే వుంది. ప్రస్తుతం నాలో ఏమి తక్కువని నన్ను విసర్జించటం? ఎందుకు నన్ను బాధపెట్టడం? ఆలోచించు లక్ష్మీ ఆలోచించు.' అతని వుద్రేకం పెరిగిపోయింది.

'నేను మీ నడతలో గానీ-మీలో గానీ చెడునా పాదించటం లేదు. నే నొక్కటే చెప్తున్నాను. నాలో కామం లేదు. ప్రేమమాత్రం వుంది. అది తోటి ప్రాణిని ధయతో చూసే ప్రేమ! కానీ నాకు పురుష సాంగత్యం అవసరం లేదు. ఇది నా నియమం నా జీవితమంతా ఒంటరిగానే గడుపుతాను-' ఆమె ఏమో అనబోతుంది.

శ్రీధర్ అగలేక పోయాడు. అతనియువక హృదయం కట్టలు త్రెంచుకొని ప్రవహిస్తుంది. 'ఫో! ఒంటరిగానే, నీ జీవితమంతా ఒంటరిగానే గడుపు, నీ నీమానికి నాశాపం జోడిస్తున్నాను. ఫో!' జుట్టుపట్టుకొని గది బయటకీడ్చి తలుపు గడియ పెట్టుకొని, తలుపువద్ద అలాగే కూలిపోయాడు. అతని హృదయం ఏమేమో అంటుంది. అతని మెదడు పనిచేస్తుందో లేదో! కానీ, అతని అహం దెబ్బ తిన్నది.

* * * *

బయట తలుపులు బాదుతున్నారు. నవ్వులు వినబడుతున్నాయ్! వీటన్నిటినీ చీల్చుకొని 'అబ్బాయ్ లేచి తలుపు తీయారా!' అన్న తల్లి కంఠం వినబడింది శ్రీధర్ నెమ్మదిగా లేచాడు. వళ్ళంతా కంపరంగా వుంది. అప్పటిగ్గానీ తెలియలేదు తను క్రిందపడుకున్నట్లు-తలుపులు తీసాడు, అమ్మలక్కలు బిలబిల మంటూ లోనికి తోసుకువచ్చారు. ఆ వెనుక తల్లి శారదమ్మ వచ్చింది. 'ఏమే! పెళ్ళికూతు రెక్కడా కనబడదే? అందొకామె 'జాము ప్రొద్దెక్కేవరకూ లేవలేదనే సిగ్గుతో ఎక్కడో నక్కుంటుంది చూడండి' అంది మరొకామె, 'అయ్యో! యివేమి విడ్డూరాలోనమ్మా మాకాలంలో మేమింత దున్నపోతునిద్రలు పోయేవాళ్ళమా!' అని ముక్కుమీద వేలేసుకుందో ముత్తయిదువ. ఆ మెమాటలకు అంతాగొల్లున నవ్వారుఎదురుగా కనిపిస్తున్న శ్రీధర వైపుచూస్తూ. శ్రీధర్ తల బద్దలైపోతుంది, అతడు నిలువునా అవమాన భారంతో దహించుకు పోతున్నాడు.

'ఏరా అమ్మా యెక్కడరా కనబడదే.' ఖంగారుపడుతున్నట్లుంది శారదమ్మ కంఠం. శ్రీదర్ కి ఏడుపొచ్చినంత పనైంది. దుఃఖాన్ని అతి బలవంతం మీద ఆపుకున్నాడు. అతను బీరువులా నిలబడ్డాడు. ఎంత ఆపినా అతని కనుకొలకుల్లో పూర్తిగా నీళ్ళు నిండాయ్! అతని హృదయాన్నెవరో పట్టి పిండుతున్నట్లుంది.

'బయట గదిలో పండుకున్నట్లుంది' జీరవోయిందతని కంఠం.

'బయట గదిలో పండుకోవట మేమిట్రా' ఆమెకు ఖంగా రెక్కువయ్యింది. గబగబా బయటగదిలోకి పరుగెత్తింది. లక్ష్మి అప్పుడే లేచింది. ఆమె తదేకంగా తల్లి ఫొటో వంక చూస్తూ కళ్ళ నీళ్ళుకారుస్తుంది. శారదమ్మ గబగబా తలుపు తీసుకొచ్చింది. ఆమె వెంట అమ్మలక్కలూ లోపలికి ప్రవేశించారు. 'ఏమిటమ్మా! రాత్రి

FOR CURRECT SIZE
USE ALWAYS...
POWER BANIANS
REGD. NO. 230880:8
TRADE MARK
PHONE: 810.
POWER HOSIERIES
DHARAPURAM ROAD
TIRUPUR-4 (S.I)

For Quality and
Distinctive Printing....

Malticolour Labels and
Photo Offset Calendars and
Reproductions of Extachrome
Colour Transparencies of Calendars.

Printed On up-Todate
Multicolour High Speed
Automatic Rotary Offset
Printing Machines.

*Please Consult :*

**THE CORONATION LITHO WORKS**

P.B. NO. 2 SIVAKASI (S.I)

Phone : 54 & 254 Estd : 1936 Grams ; "CORONATION"

Branch Office :

**"THANJAI ILLAM" Ist Floor, 3, Sami Reddy St,**
**EGMORE, MADRAS-8.**

Phone : 87818

యిక్కడే పండుకున్నావా? ఏమిటీ ఆ కన్నీళ్ళు ఆత్రంగా ప్రశ్నించిందామె. జవాబు మాత్రం శూన్యం ఏమేమో అడుగుతుందామె. లక్ష్మి మాత్రం స్థాణువులా నిలబడి పోయింది. ఆమె నోటినుంచి మాటలు రావటంలేదు సరికదా దిక్కులు పరికించటం మానేసింది. 'లక్ష్మి! ఏం జరిగింది చెప్పమ్మా! చెప్పవూ?' ఆమె శరీరమంతా కుది లేసింది శాంతమ్మ అయినా ఆమెనుంచి జవాబు రాలేదు. శారదమ్మ ఖంగారు చూసి అమ్మలక్కలు గొల్లున నవ్వారు. ఆమె కోపంగా కసురుకుంది. అంతే ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు. యింకా శారదమ్మలో ఓర్పు నశించింది. ఆమె శాపనార్థాలు పెట్టడం మొదలెట్టింది. 'ఇదేం మా లోకమమ్మా ఏరక్కపోయి గోతిలో పడ్డాను. యిదెక్కడ పిల్లరా బాబో' అంటూ శ్రీధర్ దగ్గికి పరుగెత్తుకొచ్చింది. శ్రీధర్ అప్పటికే పెట్టెలో సామాన్లు సర్దేసుకున్నాడు ఆమె హృదయం నురి భీతావహమై పోయింది. ఏమిట్రా శోభనం రాత్రి ఆవిడ బయట పండుకోవటం మేమిట్రా_' అంటూ లంకించుకుంది.

'అమ్మా!' అతను గట్టిగా అరచాడు. 'యిక ఏమను కొని ఏం ప్రయోజనంలేదు, యిలా రా చెప్తాను' అత.' స్పష్టంగా జరిగింది చెప్పేశాడు 'యింక పద_పోదాం' అంటూ బయలేరదీసాడు తల్లిని. అక్కడ వున్నంత సేపూ అతని శరీరం పట్టు తప్పుతుంది. తల్లిని తొందర పెడుతున్నాడు. ఆమె నిలువునా నీరైపోయింది. ఒక్కగానొక్క కొడుకు భర్త వదిలిపోయినా ఆసితో కొడుకును బి. ఎ. వరకూ చదివించింది. కొడుకు పెళ్ళిచేసికొని కోడలు యింటికివస్తే, చిలకాగోరింకల్లాంటి వాళ్ళిద్దర్నీ చూస్తూ కాలం గడుపుదామని కలలు గంది. ఆమె కలలన్నీ కల్లలవటమే గాక_నలుగురిలో నగు బాటయ్యేపని జరిగేప్పటికి ఆమె హృదయం వ్రయ్యలైంది. ఆమె ఏమిటో ఏకదేకంగా ఆలోచిస్తుంది.

ఇంతలో రాత్రి బాగా త్రాగి పండుకొన్న లక్ష్మి తండ్రి అప్పుడే లేచి అటువచ్చాడు. 'అరే వెళ్ళిపోతున్నా వేంటి అల్లుడూ - ఏమ్మా వెళ్ళిపోతున్నారే!' పాపమతను ఆశ్చర్యపడుతున్నాడు. 'అవును వెళ్తున్నాం_ వెళ్ళేప్పుడు ఎవరినీ ఏమీ అనదలుచుకోలేదు. నావిధిని నేను దూషించుకొన్నందువల్ల వచ్చేప్రయోజనం లేదు. అమ్మా రాపోదాం!' శ్రీధర్ బయటికి వెళ్ళిపోయాడు.

తల్లి యంత్రంలా అతన్ననుసరించింది. పాపమతడు నిశ్చేష్టుడై నిలబడిపోయాడు.

శ్రీధర్ యింటికి వచ్చాడే కానీ అతని మనసంతా లక్ష్మి మీదేవుంది. అతని బుర్రలో ఆలోచనలన్నీ లక్ష్మిని గురించే లక్ష్మి అందమైన పిల్ల తను యవ్వన దశనుంచీ తనకు భార్యగా వుండటానికి ఎటువంటి రూపాన్ని తనలో ప్రతిష్ఠాపించుకున్నాడో, సరిగ్గా అటువంటి రూపవతి తనకు భార్యగా దొరికినందుకు తనెంతో పొంగిపోయాడు. కానీ అతని ఆనందం మొదటి మెట్టులోనే జారిపోయింది. శోభనపు రాత్రే తన వైవాహిక జీవితానికి మంగళం పాడిందామె: ఆమెకు పురుష సాంగత్యం అవసరం లేదట. తనకు కామం లేదట. అటువంటిది పెళ్ళినాడే తల విముఖతను చెప్పి వుండాల్సింది. కానీ-తనను అగాధంలోకి దింపి గానీ ఆమె సంగతి చెప్ప

ఎల్లప్పుడూ... ప్రసిద్ధి చెందిన మా

ప్రభాత్ బనియన్లను

కొని ధరించి ఆనందించండి.



తయారించువారు

**PRABHAT HOSIERY**

3/27, Kangeyam, Road, TIRUPUR 4.

లేదు. 'ఏరా మీ యావిడ్ని తీసుకరాలేదా?' అని అడిగే తనస్నేహితులకి తనేం చెప్పుకోవాలి? లోకాని కేమని తనుసమాధానం చెప్పుకోవాలి? ఆవిడ నన్నువదిలేసింది' అని చెప్పుకోవాలా? చీః! ఏ జన్మలో చేసిన మహాఘాతుకమో యీనాడిలా చుట్టుముట్టింది. ముఖ్యంగా తన స్నేహితుల్లో మూర్తి వివాహానికి రాలేదు. అతడు వుత్తరం మాత్రం వ్రాసాడు.

'మైడియర్ శ్రీధర్'

నీ వివాహ మహోత్సవ శుభపత్రిక-నీ వుత్తరం నాకే వేళే చేరినయ్. నీవు వ్రాసినట్లు నీ ఆశయాలకు అనుగుణమైన అమ్మాయిని చేసుకుంటున్నందుకు చాలా సంతోషిస్తున్నాను. అయామ్ వెరీ సారీ బ్రదర్. నేను వుద్యోగ రీత్యా ఆ రోజున లేను. నీవు వేరేవిధంగా భావించవద్దు. త్వరలోనే మీ యిరువుర్నీ చూడటానికి రెక్కలు గట్టుకు వాల్తాను. నేను రాలేదని ఏమీ అనుకోవద్దు. మీ వైవాహిక జీవితం శుభప్రదంగా సాగిపోవాలని ఆకాంక్షిస్తున్నాను. యివే నీ వివాహానికి నా శుభాకాంక్షలు.' అంటూ వుత్తరం వ్రాశాడు.

తనకున్న కొద్దిమంది మిత్రులలో మూర్తి ఒకడు. తను బెజవాడలో చదివినప్పుడు తన రూంనుంచి బలవంతాన లాక్కెళ్ళి వాళ్ళమ్మ చేతివంటల్ని నాకు రుచి చూపిస్తూండేవాడు. తనకొక సోదరుళ్ళా వుండేవాడు. అటువంటి మూర్తి తన పెళ్ళికి రాలేదు. కానీ రేపో మాపో వస్తాడు. 'ఏరా మీ శ్రీమతి ఏది?' అని అడుగుతాడు. ఏమని చెప్పాలి? ఆమె అన్నమాటల్ని లోకానికి చెప్పి నమ్మించలేము సరికదా తన్నొక అప్రయోజకుడి కింద జమ కడతారు. ఏం చేయాలి? నన్నప్రయోజకుడంటుందీ లోకం నన్ను వెలివేస్తుంది మహిళాలోకం. ఏం చేయులి నేను? మూర్తి కేమని చెప్పను? 'ఆఁ! పుట్టింటికి పంపానని చెప్తే సరిపోతుంది.' అతని చిన్నబుర్రలో యిదో ఆలోచన. 'చీ! అబద్ధమాడతావా? ప్రాణస్నేహితుడి ముందు అబద్ధమా? నిజం బయటపడితే నీకేమైనా విలువుంటుందో' మనస్సు క్రోశించింది. 'చెప్పను. అలా చెప్పను...... మరేం చేయాలి?' అతన మనసు పరిపరివిధాల పోతుంది. అతను పండుకొన్న పరుపు తడిసిపోయింది. అతని ఏడుస్తున్నాడు.

రెండుమూడు సార్లు తల్లి లేపింది. లేవలేకపోయాడు, బాగా పొద్దెక్కాక గానీ మెలకువ రాలేదు శ్రీధర్‌కి. లేచి కూర్చున్నాడు. మాటలు వినబడుతున్నాయ్. 'ఏమమ్మా! శారదమ్మగారూ మరి కోడల్నెప్పుడు తీసుకొస్తారు.' అంటుందొక పొరుగింటామె. కాస్సేపు నిశ్శబ్దం. శారదమ్మ ఏ మాలోచించుకుందో త్వరలోనే తీసు

కోస్తానమ్మా' అంటుంది. అంతే యిక వినలేక పోయాడు. తన యీ వివాహం తనకే కాదు, తన తల్లికి కూడా ఒక సమస్యగా తయారైంది. ఏం చేయాలి? ఏమైనా లక్ష్మిని యింటికి తీసుకరావటానికే ప్రయత్నించాలి. ఆమె వుద్దేశ్యాన్ని తాను మార్చివేయాలి. ఎలా? ఎలా? ఒకటే ప్రశ్నలు అతని బుర్ర నివేదిస్తున్నాయ్. అలాగే తల పట్టుకొని వుండిపోయాడు. అంతలోనే అతని ముఖం కాస్త కాంతివంతమైంది. లేచి కాలకృత్యాలు తీర్చుకొని వచ్చి కలం కాగితం తీసుకున్నాడు. వ్రాయటం మొదలు పెట్టాడు.

ప్రియమైన భార్యకు__

లక్ష్మీ! నీవు నన్ను మరచిపోయినా_నేను నిన్ను మరచిపోలేదు. ఎందుకంటే అది మన వైవాహిక బంధం నీవు దాన్ని త్రెంచటానికి ప్రయత్నించావ్! త్రెంచవద్దని నేను బ్రతిమిలాడాను. నీవు ససేమిరా అన్నావు. నేను మోటుగా ప్రవర్తించాను. తరువాత చాలా బాధపడ్డాను. అయినా నీ వాలకం చూసి ప్రయోజనం లేదనుకున్నాను. నేను నీవద్దనుండి వచ్చేసాను. మన బంధాలు నీవు తెంచివేసావనుకున్నటు నేను కూడా త్రెంచివేసాననుకున్నాను. కానీ_లక్ష్మీ! యిక్కడికొచ్చి చూసుకున్నాను. అవి తెగలేదు. నేను నిన్నర్థిస్తున్నాను. అవి నీవు కూడా త్రెంచవద్దు. నేనే కాదు. యీ విషయంలో మా అమ్మ కూడా కుమిలిపోతుంది. చుట్టపక్కాలు మీ కోడలెప్పుడొస్తుందని అడుగుతున్నారు. ఆ మాటలు వాళ్ళు అడుగుతున్నప్పుడు నాకళ్ళవెంట నీళ్లువస్తున్నాయ్! లక్ష్మీ! నీ ఆశయంకోసం రెండు జీవాల్ని బలిచేయాలనుకుంటే నీ ఆశయం నిర్విఘ్నంగా కొనసాగుతుంది. నీ హృదయంలో నామీద ప్రేమ కాదు, కనిసం జాలన్నావుంటే నావద్దకు వెంటనే వచ్చేయ్! నీ కోసం నా నీడను బద్రపరు పరుస్తున్నాను.

నీ_
శ్రీధర్.

అతనికళ్ళ వెంట నీళ్లురాలాయ్! వుత్తరాన్ని జాగ్రత్తగా పట్టుకవెళ్ళి పోస్టుచేసాడు ఏదో ఆలోచిస్తునే వున్మాదిలా యిల్లు చేరుకున్నాడు.' ఏమిట్రా ఆలా వుంటున్నావ్! పోనీయ్ దీని తాతతాతలాంటి సంబంధం తీసుకొచ్చి చేస్తాను.' ఇంట్లో కాలుపెట్టగానే అంటుంది శారదమ్మ.

'అమ్మా! యిప్పుడా ఆలోచన పెట్టుకోకు. లక్ష్మి తప్పకుండా వస్తుంది. నేను వుత్తరం వ్రాసానమ్మా!' అమాయకంగా చూసాడు. 'నీ మొఖం. వుత్తరాలకే ఆ అమ్మాయి మనసు మారుతుందనుకోను. అయినా ఎవర్నని ఏం ప్రయోజనం. మనల్ని అల్లరి పెట్టడానికి దొరికింది సంబంధం' అంటూ ఆమె వంట గదిలోకి వెళ్లిపోయింది.

ఏదో ఆశలతో తేజోవంతమైన అతని ముఖం కాస్త చిన్నబోయింది. మానవుణ్ని ఆశే జీవింప జేస్తుందనటంలో సందేహం లేదు. నిరాశా వాదికి జీవితంలో ప్రగతి లేదు. భవిష్యత్_ఆ భవిష్యత్ లో ఏదో ఒక పూలబాట, ఆ బాటలో తన జీవనయాత్ర. ఏవో కలలు కంటాడు ఆశాజీవి. అందుకోసం అతడు రేపటిని మరచిపోడు ఆ రేపటి కోసం తన నికృష్ట జీవితాన్ని సంతోషంగా వెళ్లి మారుస్తాడు. నిరాశావాదికి రేపు అనేది లేనేలేదు,

కొన్ని కారణాలవల్ల తన మనసు గాయపడ్డా ముందు ముందు తన భవిష్యత్ బాటను సుగమం చేసుకోగలనన్నే ఆశను మాత్రం శ్రీధర్ పెరికి వేయదలుచుకో లేదు. అందుకనే తన వుత్తరానికి జవాబు కోసం పోష్టుమాన్ రాగానే ఆశగా చూడటం మూడురోజులనుంచీ అతనికి పరిపాటైపోయింది. అయినా రోజూ అతను ఆశగా చూసే చూపులకు చిరునవ్వు బహుకృతిగా యిచ్చి వెళ్లిపోతున్నాడు పోష్టుమాన్. అతనిలో ఆశ చచ్చిపోతుంది. ఆ స్థానంలో నిరాశ గూడుకట్టుకోవటానికి ప్రయత్ని

Tel : "FRACTIONAL" Phone : 2

- SIMPLE CONSTRUCTION
- RELIABLE OPERATION
- SILENT RUNNING

S K M-Single Phase Motors.
S K P-Self Priming Centripetal Pumps
S KM/S K P Unit Electric Pumping Sets

EACH UNIT IS THOROUGHLY TESTED
BEFORE DESPATCH

FOR DETAILS
PLEASE CONTACT MANUFACTURERS :

SREE KRISHNA FOUNDRY
PAPANAIKENPALAYAM
COIMBATORE-18.

స్తుంది. అంతలో ఒక వుత్తరం అతని చేతిలో పెట్టి వెళ్ళాడు పోస్ట్‌మాన్. అతని హృదయోద్యాన వనంలో ఆశల మొగ్గలు వికశించాయ్. తుమ్మెదలు ఝుంకారం చేస్తూ ఆశగా పుష్పాలలో ప్రవేశించాయి. అప్పుడే గొంతువిచ్చిన కాకుల గూళ్ళలోని కోయిలకు హూనాథం చేసింది. గబగబా కవరు విప్పి చదివాడు. అతని గుండె టకటక కొట్టుకుంది. ఎందుకనో వికశించిన పూలు ఒకసారిగా ముడుచుకు పోయాయి. ఏదో త్రాగుదామని ఆశపడి పుష్పాల్లో చేరిన తుమ్మెదలు వాటిలో చిక్కుపడి పోయాయ్. కోయిల కూత విన్న కాకులు తమ తప్పిదానికి నొచ్చుకుంటూ దాన్ని పొడవటం మొదలెట్టాయ్. తనెన్నో ఆశలతో ఎదురు చూసాడామె వుత్తరం కోసం కానీ ఆమె యిప్పటివరకూ జవాబు వ్రాయలేదు. కానీ- మూర్తి వస్తున్నాడు. తానెవర్నయితే రాకూడదను కున్నాడో ఆ మూర్తి రేపటికల్లా యిక్కడ వాల్తాడు. ఏమిటి...తనేం చేయాలి? వాడు రావటంతోనే తన వైవాహిక జీవితంలోనే ప్రశ్నలు మొదలు పెడతాడు. ఏమిటి... నేనిప్పుడేం చేయాలి? యీ వివాహం నన్నొక అసమర్ధుడి క్రింద తయారు చేసిందే. నేను అసమర్ధుడా? నీవు అసమర్ధుడివైనా కాకపోయినా-రేపట్నుంచీ యీ లోకం నిన్నసమర్ధుడంటుంది. యీ లోకానికి దివ్య నేత్రాలు. మంత్ర చక్షువులూ వున్నాయ్!' అతని మనస్సు పదే పదే ఘోషిస్తుంది. శ్రీధర్ హృదయం పగిలిపోతుంది. ఆ రాత్రంతా అతడు మేలుకొనే వున్నాడు.




మర్నాడు మధ్యాహ్నానికి మూర్తిరానే వచ్చాడు. అతడు చాలావుత్సాహంగా వున్నాడు: అతడు రాగానే-' హల్లో శ్రీధర్! 'అంటూ కౌగలించుకొని వుక్కిరి బిక్కిరి చేసేసాడు. రగులుతున్న అగ్ని పర్వతాల్ని మంచుకొండలు సృజిస్తున్నాయ్! ఇది ఆశ్చర్య కరమైన విషయమే ఏమాత్రం జవాబీ యని అతణ్ణి ఆశ్చర్యంగా చూసాడు మూర్తి-'ఏమిట్రా ఏడుస్తావ్! ఆ కళ్ళంత ఎర్రగా వున్నాయేమిటి?...ఒరేయ్! నీవు బాగా మారిపోయావ్!'

శ్రీధర్ కళ్ళ వెంట నీళ్ళు పొర్లుకు వస్తూనేవున్నాయ్! సహించలేక పోయాడు మూర్తి.

'ఒరేయ్ శ్రీధర్, యిది నీకు మర్యాదకాదు. నీ స్నేహిణ్ణి నీ బాధేమిటో నాకు చెప్ప కూడదా?'

'అఁ! ఏమీ లేదురా!' తత్తరపాటుగా కళ్ళ నీళ్లు తుడుచుకొని దుఃఖాన్ని దిగ్రమింగటానికి ప్రయత్నించాడు.

'నీవేదో దాస్తున్నావ్!' ఆక్రోసిస్తున్నట్టుంది. కానీ- నా హృదయం విషయం తెలుసుకోకుండానే నీరైపోతుంది. నీ బాధేమిటో నాకు చెప్పకూడదా?' అతని స్వరం కాస్త గంభీరంగా వుంది. జవాబుగా శ్రీధర్ తన చేతిలోని కవర్ను మూర్తి చేతికిచ్చి అంతా చెప్పి ఘొల్లుమన్నాడు. మూర్తి ఒకసారి ఆ వుత్తరం చదివాడు. అందులో-

శ్రీధర్ గారికి-

హృదయ పూర్వక నమస్కారములు

ఉబయ కుశలోపరి: మీరు వ్రాసిన వుత్తరం అందినది. అందు సంగతులు తెలిసినవి. కోర్కెలులేని నా భువిలో ఏవో పంటలు పండించాలనుకున్నాడు మానాన్న అప్పుడు నా హృదయ ఫలకం మబ్బులు కమ్ముతుందని తెలుసుకో లేక పోయాడాయన. అందుకు మిమ్మల్ని రైతుగా ఎన్నుకున్నాడు. స్వేచ్ఛ వచ్చింది కదా అని మీరు నా హృదయఫలకంలో విగ నీడను చూసుకో బోయారు. నిజంగా మీరు నాలో మీ నీడను చూసుకొని వున్నట్లయితే-నా హృదయ ఫలకం ఛిన్నాబిన్నమై-నా జీవితం సమూలంగా నాశనమై - నా శవం మీకు కానుక అయ్యేదనే సంగతి బహు మీకు వూహించాటానికూడా అందని సత్యం. మీరు నా హృదయఫలకంలో మీ నీడను ప్రతిష్టాపించడానికి చాలా వరకూ ప్రయత్నించారు. కానీ-ఆనీడ పడకుండా యుక్తిగా ప్రక్కకు తప్పుకున్నాను. కాదు-నన్ను భగవంతుడు రక్షించాడు. సాంఘిక దురన్యాయానికి బలియైపోకుండా నన్ను నేను-కాదు నా నైర్మల్యాన్ని నేను కాపాడు




తున్నాను. యిప్పుడు నేను చాలా ఆనందిస్తున్నాను. ఎందుకో తెలుసా? నా నైర్మల్యం పతన మవనందుకు కానీ మీకు యింకా నామీద కోర్కెగా వున్నట్లుంది. దయచేసి ఆ కోర్కెల మొక్కను నీళ్లుపోసి పెంచకండి వెంటనే సమూలంగా నాశనం చేయండి.'

మూర్తి కళ్ళవెంట నీళ్లు రాలాయ్ వెంటనే అతని ముఖం గంభీరంగా తయారైంది.

'శ్రీధర్! నీవు విచారించవద్దు. అసలు యిటువంటి స్త్రీతో సంసారం చేసినా నీవు జీవితంలో సుఖాన్ని మాత్రం పొందలేవని కచ్చితంగా చెప్తున్నాను. మనం అవసరమైతే ముళ్ల బాటమీద ప్రయాశతో ప్రయాణిం చగలం గానీ-అలసి పోయి ముళ్ళని తెలిసి కూడా ముళ్ళ మీద శయనించటం మానసికంగా విచిత్ర ప్రవృత్తికి నిద ర్శనం. నీవా అమ్మాయిని మరచిపో ఆమెకు విడాకులిచ్చి-నీ దుఃఖాన్ని మరచిపోవటానికి యోగ్యురాలైన మరొక స్త్రీకి తాళిగట్టు-శ్రీధర్ నీకు నీ స్నేహితుడుగా యీ సూచన చేయటం కంటే ఎక్కువ మేలుచేయలేను. అప్పుడు నేను చూసేది శోకమూర్తియైన శ్రీధర్‌ని కాదు-మునుపటిలా ఆనందంతో చిందులు త్రొక్కేనా సహా పాటి శ్రీధర్‌ని మళ్ళి చూడాలి.' అతని కంఠం గ్గాదధిక మైంది. అతను ఆశగా శ్రీధర్ ముఖాన్ని చూచాడు. శ్రీధర్ ముఖంలో రంగులు మారాయ్! అతనేదో-ఒక నిర్ణయానికి వచ్చినట్లుంది అతని వదనం. 'మూర్తీ! అమ్మ కూడా యిలాగే చెప్పింది. నేను త్రోసిపుచ్చాను. అయినా యిక నేను ఆమెకోసం ప్రయత్నించ దలుచుకోలేదు. నా భవిష్యత్ జీవిత భవనానికి పునాదులు త్రవ్వుతుం టాను. బాట సుగమం కాకపోయినా, నా భవిష్యత్ జీవిత బాటలో కనబడని ముళ్ళ పొదలను మాత్రం సృష్టించవద్దని కరుణారస మూర్తియైన ఆ భగవంతుని ప్రార్థిస్తాను.' అతను గంభీరంగా వుండటానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు.

మూర్తికి వీడ్కోలు యిస్తూ కళ్ళ వెంట నీళ్ళు పెట్టు కున్నాడు శ్రీధర్. మూర్తి పెట్టెలో ఎక్కి కూర్చు న్నాడు. గార్డు పచ్చ జెండా వూపి, విజిల్ వూదాడు. పెట్టెలోని మూర్తి చేతిని పట్టుకొని గొల్లుమన్నాడు శ్రీధర్ రైలు శబ్దంచేస్తూ నెమ్మదిగా కదిలింది. మూర్తి కళ్లు అశ్రుపూరితా లయ్యాయ్! !గాడ్ సేవ్ యూ శ్రీదర్! గాడ్ సేవ్ యూ!' అంటూ కళ్ళ నీళ్లు జేబు రుమాలుతో తుడుచుకున్నాడు. యింజను వేసినకూతలో, గాలిని చీల్చుకుంటూ ముందుకు సాగే రైలు ఆత్రుతలో ఆ మాటలు గాలిని దూసుకుంటూ రైలుతో పాటు ప్రయా ణంచేసాయ్! కనుపించేంతవరకూ మిత్రుణ్ణి చూస్తూ యిల్లు చేరుకున్నాడు శ్రీధర్.

అంతకు ముందే లక్ష్మి వ్రాసిన వుత్తరం గురించి చెప్పి-ద్వితీయ వివాహం గురించి మిత్రులిద్దరూ శారద మ్మతో సంప్రతించారు. శ్రీధర్ యింటికి వచ్చేప్పటికి ఆమె ప్రయాణానికి అన్ని ఏర్పాట్లూ చేసుకొని, అతణ్ణి చూసి,-'తప్పకుండా పిల్లను ఖాయం చేసుకొస్తా' నని చెప్పి బయల్దేరింది. శ్రీధర్ మౌనంగా గదిలోకి నడిచాడు తరువాత లక్ష్మికి ఒక వుత్తరం వ్రాసాడు.

'నా హృదయ ఫలకంనుండి నీ రూపాన్ని చెరిపివేస్తు న్నాను, నీకు నేను విడాకు లిస్తున్నాను. నీవు నాకు విడా కులు యిచ్చినట్లు మొన్నటి నీ వుత్తరం కంటే ప్రథమ మైన సాక్ష్యం అవసరం లేదనుకుంటాను. యిక నీ నైర్మ

ల్యాన్ని నీవు సురక్షితంగా కాపాడుకో గలవు. నేను ద్వితీయ వివాహం చేసుకుంటున్నాను.'—అని వ్రాసి పోస్ట్ చేసేవరకూ అతని హృదయభారం తగ్గినట్లనిపించలేదు. ఆవేళల్లా ఆమెను మరచిపోవటానికి ప్రయత్నిస్తూ—క్రొత్త జీవితాన్ని గురించి కలలు కంటూ నిద్రపోయాడు. రెండవరోజున శారదమ్మగారు పూర్ణించిరాగానే అడిగాడు శ్రీధర్.

'ఏమమ్మా! ఏమైంది?' ఆతృత ధ్వనిస్తుండా కంఠంలో.

'ఆఁ! పిల్ల బాగానే వుందిరా. హార్మోనియం దగ్గర కూర్చొని నాకు రెండుపాటలు కూడా వినిపించింది. అంతే కాకుండా చాలా నెమ్మదస్తురాలిగా కనిపించింది. ఎస్. ఎస్. ఎల్. సి వరకూ చదువుకుందట కూడా! వాళ్ళు పెట్టిన అన్ని నిబంధనలకూ నేను వొప్పుకున్నాను. నీ ఫోటో చూసారు. వుత్తరం వ్రాస్తామన్నారు. నా వుద్దేశ్యం మనం పెద్ద ప్రయాసపడకుండానే యీ సంబంధం ఖాయమౌతుందని—నాకు బాగా నమ్మకముందిరా' అని చెప్పింది తల్లి.

ఆ రోజల్లా ఏవో వూహాలతో మనసులోని బాధలను కొంతవరకూ మరచి పోగలిగాడు. తరువాత వాళ్ళదగ్గర్నుంచి వుత్తరం వచ్చింది,

'మీ అబ్బాయికి యీ మధ్యనే వివాహమైనట్లు—ఆమె కాపురానికి రానట్లూ మాకు తెలిసింది. మీ అబ్బాయి ఎటువంటి వాడైనదీ చర్చించటం కాదు మా వుద్దేశ్యం. మా అమ్మాయిని మొదటి సంబంధమైన కుర్రాడికే యిచ్చి చేయదలిచాము. వేరే విధంగా భావించవద్దు.' అని వ్రాసారు.

తల్లి కొడుకులు ఆ వుత్తరంచూసి మ్రాన్పడిపోయారు. 'అమ్మా! యిక నా జీవితమింతే! పెళ్ళి శోభనంరాటిరాత్రే బహిష్కృతుడనైన నేను లోకం దృష్టిలో ఎలా మంచివాడుగా కనబడగలను? నన్ను గురించి యిక నీవేమీ ప్రయత్నించకు.' అంటూ మంచంమీద వాలిపోయాడు.

'నాయనా శ్రీధర్!' అంటూ శారదమ్మ ఏమో అనబోయింది. ఇంతలోనే ఏదో దగ్గు తెర. ఆమె మానసికంగా దెబ్బతింది. మాటలు రాలేదు. సొమ్మ సిల్లిపడిపోయింది. శ్రీధర్ లేచివచ్చి ఆమెను పక్కమీద చేర్చాడు. రెండుమూడు రోజుల తర్వాతగానీ ఆమెకు కొంత స్వస్థత చిక్కలేదు. యీ రెండు మూడు రోజుల్లో తల్లి కోలుకోవటానికి చాలా శ్రమపడ్డాడు. వెంటనే అతడు మానసికంగా అలసిపోయాడు. మనిషి బాగా నీరసించిపోయాడు. ఎంత సేపూ ఏదో పరధ్యానంగా వుండటం; సాధ్యమైనంతవరకూ ఏ స్నేహితుడికీ కలవకుండా ఒంటరిగా వుండటానికి ప్రయత్నించసాగాడు. తల్లి కొడుకును మాస్తూ బాధపడని క్షణంలేదు.

ఆమెను చూస్తుంటే శ్రీదర్ హృదయం తరుక్కుపోతుంది. యీ వయస్సులో కోడలు యింట్లో తిరుగుతూంటే కుటుంబ బాధ్యతలన్నీ వప్ప జెప్పి ఆనందంగా కాలక్షేపం చేయవలసిన తల్లి తనవల్లనే యింత దుఃఖానికి లోనైంది, అని మదనపడ నిక్షణం లేదు. స్నేహితుల్ని వదిలి నాలుగు గోడలమధ్య కాలక్షేపం అతనికి మహా బాధగా వుంది. సహించలేక పోయాడు. బయటికి బయలుదేరాడు. యింటి మలుపు తిరిగాడు చుట్టుపక్కల ఆడవాళ్లు ఏవో గుస గుసలు. ఏమిటో అనుకుంటూ ముందుకు సాగిపోయాడు. వెనకే ఏవో మాటలు వినబడుతున్నాయ్! వినకూడదనుకున్నాడు. కానీ—అవి వినబడు తున్నాయ్!

'ఓరేయ్! అడుగో శ్రీధర్! పాపం పెళ్ళాం వదిలేసిందిరా!' ఒక కంఠం.

'నాకు తెలుసులేరా శోభనం గదిలోంచే తరిమిందిరా!' ఘనంగా నవ్వింది రెండో కంఠం.

ఆరేయ్ అయితే వీడు జీవితమంతా శోభనం గదిలోకి పెళ్ళాలనే తెచ్చేస్తూ వుంటాడన్నమాట' పెద్ద బిట్టు విసిరినట్టు గొల్లున నవ్వాడు మధ్యనున్న మనిషి. ఎవరూ నవ్వకపోయేప్పటికి చప్పున ఆపేసుకున్నాడు తన వెకిలి నవ్వుని.

శ్రీధర్ కళ్ళవెంట నీళ్లు రాలాయ్. వాళ్లు ముగ్గురూ ఎవరో అయితే తను బాధపడే వాడుకాడు. వాళ్ళు తన స్నేహితులు. శ్రీధర్ గబగబా యింటికితిరిగి వచ్చేసాడు.

* * * *

కాలచక్రంలో రెండు సంవత్సరాలు గిర్రున తిరిగిపోయాయి! కొడుకు విచారాన్ని చూడలేని శారదమ్మ రెండుమూడు సంబంధాలు చూసింది. వాటిలో రెండు



ఆమెకు నచ్చలేదు. ఒకరు యివ్వమని నిష్కర్షగా చెప్పేసారు. ఆమె నిరాశ చేసుకొని వూరుకొంది. కానీ కొడుకును చూస్తున్న కొద్దీ ఆమెకు దుఃఖం ఆగటంలేదు.

శ్రీధర్ పూర్తిగా మారిపోయాడు. భోజనం చేయటం అన్నీ తల్లి సహాయంతో ఒక మెషిన్‌లా ఐపోయాడు. అతడీలోకంలో బ్రతకాలి గనుక బ్రతుకుతున్నాడేమో అన్నట్లుగా మారిపోయాడు. అతని నిద్రలోకలవరింతలు. కలలో కూడా-'లక్ష్మీ! లక్ష్మీ!' లక్ష్మీ! ఆనే నీవు నన్ను మోసంచేసి నన్ను ప్రయోజనకుణి చేసావ్! నన్నొక జీవిగా మసలేట్లు చేసామనుకొని నీకు నాచేతిని అందిస్తే - నీవు నన్ను అధః పాతాళానికి తోసావ్! నిన్ను చిత్రవధ చేసిగానీ వదలను. పొడుస్తాను. నరుకుతాను......నరికేస్తాను:' అని అరచేవాడు.

ఆ రోజు మూర్తి దగ్గర్నుంచి వుత్తరం వచ్చింది చదువుకున్నాడు.

'నేనొక అమ్మాయిని ప్రేమించి పెళ్ళిచేసుకుంటున్నాను. రేపు దశమీ గురువారం లగ్నం. ఆడంబరం లేకుండానే వివాహం చేసుకోదలిచాము. నీవు వెంటనే రావలయును.' అని వుంది.

శ్రీధర్ అది చూసి ఎందుకో నవ్వుకున్నాడు. 'వివాహం! హూఁ! వివాహం! మళ్ళీ గట్టిగా నవ్వుకున్నాడు. కాయితం కలం తీసుకొన్నాడు. మూర్తికి వుత్తరం వ్రాయటం మొదలు పెట్టాడు.

'ప్రియమిత్రుడు మూర్తికి-కృతజ్ఞతాభి వందనములు నీవు వ్రాసిన వుత్తరం అందినది. నీ వివాహమని వ్రాసావు. చాలా సంతోషం' నీ వివాహానికి వొచ్చేంత శక్తి నాదగ్గరలేదు. ఎందుకంటే నేను మానసికంగా చిక్కిపోయాను. కానీ నేను ఒక్కటే మాత్రం చెప్పదల్చుకున్నాను. అది నీలాగా-'నీ వైవాహిక జీవితం శుభప్రదంగా సాగిపోవాలనే'-దీవన కాదు, జీవితంలో మొదటి రాత్రి మాత్రం ఓటమి చెందవద్దనీ-నీ మొదటి రాత్రి ఆనంద తుందిలం కావాలనీ ఆకాంక్షిస్తున్నాను.' అని వ్రాసాడు.

వుత్తరం వంక ఒకసారి చూసి ఎందుకో ఒక శ్వాశ వదిలాడు.

* * * *

రోజులు గడుస్తున్నాయ్! అతను బాగా చిక్కిపోయాడు: ఆహారం సరిగా తీసుకోవటం మానేసాడు. ఆ తనయుని చూసి తల్లి రోదించని క్షణం లేదు. ఆమె జరిగినది మరచి పొమ్మని శ్రీధర్‌కి ఎంతో నచ్చచెప్పింది. కానీ అతనిలో పరివర్తన కలగలేదు. మానసికంగానే కాదు శారరీకంగా కూడా శల్యమయ్యాడు. ఒక రోజున హఠాత్తుగా అతనికో కోర్కె కలిగింది. మూర్తి దంపతుల్ని చూసి రావాలని. అనుకుందే తడవు ప్రయాణమై మూర్తి యింటికి వచ్చేసాడు. హాల్లో మూర్తి ఏదో వ్రాసుకుంటూ కూర్చున్నాడు. శ్రీధర్‌ని చూడగానే పుస్తకం పెన్నూ బల్లమీద పెట్టి అతణ్ణి ఆలింగనం చేసుకొని కళ్ళవెంట నీళ్లు పెట్టుకున్నాడు. శ్రీధర్ ఆకారాన్ని చూసి అతని హృదయం తరుక్కుపోయింది. 'యిలా అయిపోయావేమిట్రా' అంటూ బాధపడ్డాడు. యిద్దరూ కూర్చున్నారు. 'ఏమేవ్ రెండు గ్లాసుల్లో కాఫీ తీసుకురా' కేకేసాడు మూర్తి. ఆమె రెండు గ్లాసుల్లో కాఫీ తీసుకొని హాల్లో కొచ్చింది. శ్రీధర్ ఆమెను చూసి చలించిపోయాడు. 'లక్ష్మీ!' అని గొణిగాయ్ అతని పెదాలు. అతణ్ని చూసి ఆమె గ్లాసు అక్కడపెట్టి వంటిట్లోకి పరుగెత్తింది.

'ఏమిటోయ్ ఆ సిగ్గూ!' అంటూ వెంట పడ్డాడు మూర్తి. వంటిట్లో స్థాణువులా నిలబడ్డ ఆమెను బ్రతిమిలాడి ఆప్యాయంగా లాగాడు. యంత్రంలా నడిచిందామె హాల్లోకి వచ్చారు. అక్కడ శ్రీధర్ లేడు. మూర్తి కంగారుగా బయటకు పరుగెత్తాడు. కనుచూపు మేరలో అతని జాడ కనబడలేదు. విచారంగా హాల్లోకివచ్చి కూర్చున్నాడు, యిదంతా అతనికి అగమ్యంగా వుంది. అంతలోనే అతని చూపులు అప్రయత్నంగా తను వదిలిన పుస్తకం మీదికి వెళ్ళాయ్! దాంట్లో శ్రీధర్ గబగబా వ్రాసినట్లు అక్షరాలు అలికేసి నట్లున్నాయ్. తీసి చదివాడు అతనలాగే కూలబడిపోయాడు, అందులో యిలా వుంది___

'నన్నామె మోసంచేసింది. కాదు-నన్నామె నాశనం చేసింది.' అని క్రింద యీ విధంగా వ్రాశాడు.

'నా వైవాహిక జీవిత కోలాహలంలోని హాలాహలం-
నా ప్రాణానిలాన్ని నింగికి తోడ్కొనిపోతుంది.
ఈ పురోగమనం లేని నిశ్శబ్దంలోని ఒంటరి తనం-
నన్ను నిలువునా పిచ్చివాడిచేసి దహించివేస్తుంది.
ఈ విశాల విశ్వంలోని అనురాగపూరిత హేళనా ధ్వనులు-
నా కర్ణరంధ్రాల్ని ఛేదించి బాధిస్తున్నాయ్!
ఈ నిబిడాంధకారంలోని నాయాకారం-
శవాలమధ్య ప్రాణిలా వుంది.
ఆ పై కోటికిరణ సమన్వితమైన సూర్యకాంతిలో-
నా చలనం మణుగురు పుర్వుచంద మౌతుంది.

(తరువాయి పక్క పేజీలో)

# దాగిన మమత

♦ రచన: మార్గాన మహేశ ♦

ప్రకృతి కారు-చీకటి చీర కట్టుకుంది. ఆ నలుపు చీరెను తెలుపుగా మార్చటానికి ప్రయత్నిస్తున్నాయి పట్నంలోని లైట్లు. 'ఒహో, నాదగ్గర మీరవగా నెంత' అంటూ వికటాట్టహాసం చేస్తుంది చీకటి.

వేణు టేబుల్ ముందు కూర్చున్నాడు. చేతిలో ఏ పుస్తకం ఉందో కూడా అతనికే తెలీదు. వెలుగుతూన్న టేబులు లైటును ఆర్పేశాడు. ఎంత ప్రయత్నించినా పుస్తకంపై మనస్సు లగ్నం చేయలేకపోయాడు. కిటికీ తలుపులు పూర్తిగా తెరిచాడు. అంతా చీకటి. అతని మనస్సులో ఆలోచనలకు అంతం ఉండటం లేదు. మనస్సులో ఉన్న కోపంవలన ముఖం ఎర్రబడింది. ఆ ముఖంలో శాంతి, సహనం అన్న రేఖలు ఎంత వెదికినా కానరావు. రౌద్రరేఖలు మాత్రమే అతని ముఖం నిండా అలుముకొన్నాయి.

'హుఁ!... ఎంత గర్వం ఈ గర్వాన్ని అణచకపోతే నేను వేణునే కాదు. కాస్తంత అందంగా ఉంటే చాలు ఈ ఆడాళ్ళకు ఎక్కడలేని గర్వం వచ్చేస్తుంది. ఏం!... నాకేం తక్కువని-అందంగా లేనా, చదువు లేదా, అల్లరిగా ప్రవర్తిస్తానా? ఎందుకా పద్మకు అంత గర్వం? నేనంటే ఆమె కెందుకంత కోపం?' అలా మదన పడుతూ పద్మ విముఖతకు కారణాలు వెదుక్కుంటూంది వేణు మనస్సు.

(ముందు పేజీ తరువాయి)

ఈ కఠోరకల్మష జీవుల ఆర్తనాదాలమధ్య-
కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్న నా స్వరం ఎక్కడ
వినబడుతుంది?

ఈ ప్రళయ భయంకర సంద్రపుటలలమధ్య-
రెపరెప లాడుతున్న నా జీవనజ్యోతి యింకెంత సేపు
వెలుగుతుంది?

ఈ చండప్రచండ తుఫానుగాలుల బీభత్సానికి-
తూలి తూలి తేలిపోతున్న నా ఎముకల గూడుకు
ఇక శాశ్వత విశ్రాంతే!

'యూ డర్టీ ఫూల్' అన్న ఆ నోటితోనే 'వేణూ! నీవు లేకపోతే నేను బ్రతకలేను' అని అనిపించకపోతే ఈ వేణు చవటే అని ఒక ప్రతినపట్టాడు. ఆత్మాభిమానం దెబ్బతిన్న వేణుకు పౌరుషం అధికమైంది. జరిగిన విషయం మళ్ళీ కళ్ళముందు ప్రత్యక్షమైంది.

'ఒరే కృష్ణా, మన మిసెస్ వేణు వెళ్ళిపోతూందిరా'

'ఎవర్రా, సింగల్‌గా వెళ్ళిపోతూంది ఆ అమ్మాయేనేంటి?... ఒరే వేణూ కంగ్రాట్స్‌రా. యు ఆర్ ఎ లక్కీ ఫెలోరా, పార్టీ ఎప్పుడ్రా వేణూ?' క్రిష్ణగాడి అతిశయోక్తులు.

'యేంరా మధూ, ఒళ్లు దగ్గరుంచుకోనే మాట్లాడుతున్నావురా? ఆ అమ్మాయితో పరిచయమైనా ఐందిరా? ఆ అమ్మాయితో... అదో... పద్మతో ఎలాగైనా పరిచయం చేసుకోవాలనుకుందిరా' అన్నాను, ఆ మాత్రం దానికి ఎంత కల్పించార్రా ఫూల్స్!'

'నీ ఫ్యూచరు చెప్పాం గురూ,' 'అడక్కుండా చెప్పినందుకు అభినందించాల్సింది పోయి అపార్థం చేసుకుంటావేంటోయ్ వేణూ-' స్నేహితుల మామ్మూలు ధోరణి.

'వేణూ, ఇంకెంత దూరం ఇలా వెనకాలే వెళ్ళడం. ఈవేళ ఎలాగైనా నువ్వు పద్మతో మాట్లాడేయాలి' మధుగాడి సలహా.

'ఔను మాట్లాడాలి, మాట్లాడాలను కోవడం తప్పు కాదుగా, ఆమెను చూసినప్పుడే స్నేహం చెయ్యాలనిపించింది. నాలో ఎలాంటి దురుద్దేశం లేనప్పుడు భయపడటం ఎందుకు? ఆడవాళ్ళతో కూడా సరదాగా ఉండాలనుకుంటారు ఎంతో మంది. అలాంటి వాళ్ళలో నేనొకణ్ణి. స్నేహం చెయ్యడానికి కారణం అవుసరం లేదుగా, అలాంటప్పుడు మాట్లాడడానికే ఇంతగా ఆలోచించడం ఎందుకు?' అనుకున్నాడు వేణు.

వాళ్ళకు పదడుగుల దూరంలో నడుస్తూంది పద్మ. పద్మకు దగ్గరగా వెళ్ళాడు వేణు, పద్మశ్రీ ప్రక్కనే నడుస్తున్నాడు. పద్మ మాత్రం కొంచెం దూరంగా తొలగింది. వేణు మొదలు పెట్టాడు.

'మేడమ్, మీతో ఫ్రెండ్‌షిప్ చేసుకుందామనుకుంటున్నానండీ... మీ పేరు తెలుసుకోవచ్చా!'

'షటప్ యూ డర్టీఫూల్' అని ఆశీర్వదించి నడక వేగం హెచ్చించింది పద్మ. వేణు మొగం తెల్లబడింది. ఆమె వెళ్ళిన వేపే ఒక క్షణం చూశాడు. స్నేహితులు చుట్టూ చేరారు. గొప్ప అవమానాన్ని పొందిన వేణును ఓదార్చసాగారు:

'ఎంత పొగర్రా దానికి'

'ఇంకా నయంగురూ, ఒక స్లాప్ కూడా ఇస్తుందేమో అనుకున్నా'

'దీనికి ప్రతీకారం చేయకుండా వదిలిపెట్టకూడదు